# నిరూపయోగంగా తాగునీటి బోరు

- తాగునీటికి విద్యార్థుల ఇక్కట్లు



**సైదాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని వేములచేడు గ్రామంలోని ఆరుంధతీయ వాడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న తాగునీటి బోరు నిరూపయోగంగా ఉండడంతో విద్యార్థులు నీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ పాఠశాలలో ఒకటి నుండి ఐదవ తరగతికి సంబంధించి సుమారు 21 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే సరైన వసతులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో తాగునీటి బోరు నిరూపయోగంగా ఉండడంతో విద్యార్థుల అవసరాలకు తాగునీరు లేక ఇక్కట్లు పడుతున్నారు. సరైన వసతులు కల్పించాల్సిన సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో అరకొర నీటితో అనేక ఇబ్బందులు పడుతున్న సంఘటన ఈ పాఠశాలలో నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిరూపయోగంగా తాగునీటి బోర్‌ను మరమ్మత్తులు చేసి తాగునీటి ఇక్కట్లు తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## రెవెన్యూ శాఖ గౌరవం పెరిగేలా సేవలందించండి: కలెక్టర్ ఆనంద్

- కలెక్టర్‌ను కలిసిన జిల్లా నూతన కార్యవర్గం





**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** రెవెన్యూ శాఖ గౌరవం పెరిగే విధంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆనంద్ నూతన కార్యవర్గాన్ని సూచించారు సోమవారం రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా నూతన కార్యవర్గం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు జ్ఞాపికను అందించారు. అనంతరం డీ ఆర్ ఓ విజయ్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దీంతో పాటు నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన అల్లంపాటి పెంచల్ రెడ్డిని డిఆర్ఓ తన ఛాంబర్‌లో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. రెవెన్యూ ఉద్యోగులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొనుచు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. నాయకులు ఎడ్ల నాగేశ్వరరావు, మురళీ మోహన్, అశోక్ వర్ధన్, డివి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపీ అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ

- నేడు జరిగే అన్నదాత పోరుకు రైతులు తరలి రావాలి

- మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి పిలుపు



**కందుకూరు , సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ ఆర్సి వి అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళవారం జరిగే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నెల్లూరు జిల్లా మాజీ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ నియోజకవర్గ పరిశీలకులు కామిరెడ్డి సత్యనా రాయణ రెడ్డి తెలిపారు. పట్టణంలోని నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం ఆయన అన్నదాత పోరు" పోస్టర్ ఆవిష్కరణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బస్తా యూరియా కోసం మండుటెండలో అన్నదాతలు నరకయాతన అనుభవిస్తుంటే కూటమి ప్రభుత్వం తమకు ఏమి పట్టదు అన్నట్టుగా వ్యవహరిస్తుందని కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలతో ప్రభుత్వానికి సంబంధం లేదన్నట్లుగా, రైతుల పంటలకు అవసరమైన ఎరువులు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని. రాష్ట్రంలో సొసైటీల దగ్గర రైతు భరోసా కేంద్రాల వద్ద సచివాలయాల వద్ద రైతులు ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారు. అలాగే యూరియా సరఫరా పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున తీరుకు నిరసనగా తొమ్మిదో తారీఖున ఆర్డీవో కార్యాలయం ముందు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో నియోజకవర్గ రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతు పండించే ఏ పంటకు గిట్టుబాటు ధర లేదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ముక్తకంఠంతో ప్రజలందరూ రైతులకు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు తోకల కొండయ్య, గణేశం గంగిరెడ్డి, ముప్పవరపు కిషోర్, బిల్లా రమణయ్య ఈదర రమేష్, కాపులూరి కృష్ణ, నన్నం పోతురాజు, నోటి వెంకటేశ్వర రెడ్డి, నల్లమోతు చంద్రమోళి, రావులకొల్లు బ్రహ్మానందం, చెరుకూరి బ్రహ్మయ్య, పెన్నా కృష్ణయ్య, పులి రమేషు, బద్దిపూడి జయరావు, గేరా మనోహర్, పాశం కొండయ్య, తలపనేని గోపి, ఎడ్ల మాధవరెడ్డి, చీమల. వెంకట రాజా, కూరపాటి వెంకటరామిరెడ్డి, గోగినేని రామాంజనేయులు, శ్రీరామ చిన మాల కొండయ్య, కిన్నెర బ్రహ్మయ్య, కాపులూరి మధు, గాజుల కిషోర్, పటాన్ ఆయుబ్ ఖాన్, సయ్యద్ దస్తగిరి, నగళ్ళ నారయ్య, మల్లి బోయిన శివకృష్ణ, అప్పనబోయిన రాజేష్, దొడ్డమ్మరెడ్డి. మదనమోహన్ రెడ్డి, భోగిశెట్టి. దత్తాత్రేయ, బుస్సా రెడ్డి. నర్సా రెడ్డి, షేక్ అల్లాభక్షు, జిల్లెల్లమూడి. కోటేశ్వరరావు, ఆళ్ల నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం ద్రోహి చంద్రబాబు
### కాకాణి ధ్వజం

- చంద్రబాబు రాగానే దుల్హన్ పథకం నిర్వీర్యం అయిపోయింది
- ఇమామ్‌లకు, మౌజన్లకు అన్యాయం చేయడం చంద్రబాబుకు మంచిది కాదు
- మౌజన్‌లకు 5వేలు, ఇమామ్‌లకు 10 వేల ఇచ్చిన, ఘనత జగన్మోహన్ రెడ్డి దే
- మాజీ మం కాకాణి




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మస్జీద్‌ల, పర్యవేక్షణ ప్రార్థనలు నిర్వహించే ఇమామ్, మౌజన్‌లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని కోరుతూ, ఇమామ్ లు, మోజన్‌లు, శాసనమండలి సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మైనారిటీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా నలుమూలల నుండి ఇమామ్‌లు, మౌజన్‌లు, కలెక్టర్ కార్యాలయంలో ముస్లిం ద్రోహి చంద్రబాబు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా మసీదుల పర్యవేక్షణ ప్రార్థనలు చేసేటువంటి మౌజన్‌లకు 5 వేలు, ఇమామ్‌లకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం అందించారని చంద్రబాబు ఎన్నికల్లో మౌజన్ లకు, ఇమామ్‌లకు గౌరవ వేతనం పెంచుతానని మసీదుల పర్యవేక్షణ కొరకు ప్రతి నెల రూ. 5000లు ఇస్తానని హామీ ఇచ్చాడని, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేసినట్లు పవిత్రంగా ప్రార్థన చేసే ఇమామ్‌లకు, మౌజన్‌లకు కూడా ద్రోహం చేశారన్నారు. మస్జీద్ పర్యవేక్షణ కొరకు చందాలు ఇచ్చే దాతలు ప్రభుత్వం ఇస్తుందనే భావనతో, ముందుకు రావడం లేదని, 14 నెలల నుండి ఇమామ్లకు, మౌజన్లకు గౌరవ వేతనం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మంత్రి కాకాని మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మైనారిటీలలో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని జగన్మోహన్ రెడ్డి దుల్హన్ పథకం కింద పేద ముస్లిం ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత అందించారన్నారు. చంద్రబాబు రాగానే దుల్హన్ పథకం నిర్వీర్యం అయిపోయింది. సమాజం మంచి కోసం ప్రార్థనలు చేసే ఇమామ్‌లకు, మోజన్లకు అన్యాయం చేయడం చంద్రబాబుకు మంచిది కాదని ఇమామ్‌లకు, మౌజన్లకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డేలో జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఇమామ్లు తదికరులు పాల్గొన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సోమశిల నీటిమట్టం



అనంతసాగరం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 21947 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.390 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎస్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.401 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పరిష్కార వేదికకు 515 అర్జీలు

- అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి : జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, అర్జీల పట్ల మానవత్వంతో కూడిన సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవిన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 515 అర్జీలు**

కాగా సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 515 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 221, పోలీస్ శాఖకు 71, మున్సిపల్‌శాఖకు సంబంధించి 46, సర్వేకు 31, పంచాయతీరాజ్ శాఖకు 41 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, డి ఆర్ డి ఎ పిడి నాగరాజ కుమారి, డి పి ఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పిడి గంగా భవాని, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్ ఈ విజయన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు జరగకుండా పర్యవేక్షించండి

**కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు జరపకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలకు అడ్డంకిగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను, ఆక్రమణలను అన్ని డివిజన్లలో తప్పనిసరిగా తొలగించి ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా జూబ్లీ హాస్పిటల్ రోడ్డు ప్రాంతం, కొండాయ పాలెం గేటు ప్రాంతం, రామలింగాపురం ప్రధాన డ్రైన్ కాలువలపై ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులందరూ స్వంత గృహాలకు దరఖాస్తులు చేసుకోవాలని కమిషనర్ సూచించారు. టిడ్కో గృహాలకు సంబంధించి చెల్లించిన మొత్తాలను లబ్ధిదారులకు తిరిగి చెల్లించాలని విజ్ఞాపనలు అందుకున్నామని, అర్హులైన అందరికీ గృహాలను అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దె షాపులవారు నెల్లూరు నగర పాలక సంస్థకు బకాయిలను క్రమం తప్పకుండా చెల్లించాలని, మొండి బకాయిదారుల షాపులను తప్పనిసరిగా సీస్ చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-5, హౌసింగ్-16, టౌన్ ప్లానింగ్-11, రెవెన్యూ-5, పబ్లిక్ హెల్త్-2, ఆప్కాస్-3, అకౌంట్స్-2, ఎస్టాబ్లిష్మెంట్-1, మొత్తం 45 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ వాసు బాబు, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుక్కెడు నీటి కోసం అలుపెరగని పోరాటం





**వింజమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** వింజమూరు మండలంలోని ఏకిస్తీపురం పంచాయతీలోని చింతలపాలెం గ్రామంలో గడిచిన మూడు నెలల నుండి తాగేందుకు గుక్కెడు నీటి కోసం ప్రజలు పోరాడుతున్నారు. సోమవారం చింతలపాలెం బీసీ కాలనీ వాసులు పలు వాహనాలలో వింజమూరుకు విచ్చేసి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో తమ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలో తాము జీవిస్తున్నామని చెప్పుకోవడం తప్ప గ్రామంలో కనీసం గ్రావెల్ రోడ్డు సౌకర్యం కానీ, నీటి సౌకర్యం కానీ విద్యుత్ సౌకర్యం కానీ ఏమి లేవని ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు కాని అధికారులు కాని వచ్చి తమ గ్రామంలో ఒక్క రోజు ఉంటే అప్పుడు తమ బాధలు నాయకులకు కాకపోయినా అధికారులకైనా అర్థమవుతుందని గ్రామస్తులు తెలుపుతు న్నారు. రాజులు పోయారు రాజ్యాలు పోయాయి అయినా ఇక్కడ నాయకుల తీరు మాత్రం మారడం లేదు. గడిచిన నాలుగు దశాబ్దాలుగా తమ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావొస్తున్నా మా జీవితాలు ఎల్లలు దాటిన పడవ ప్రయాణం లాగా ఉందని, మసక భారిన మా జీవితాలను బాగు చేసే నాయకుడు కోసం కళ్ళు చెమ్మరేలా చూస్తున్నామని వారు వాపోయారు. చంద్రునితో సాహసం కన్నీళ్ళతో దాహార్తిని తీర్చుకోవడం తప్ప, మా కోసం పట్టించుకునే నాయకులు, అధికారులు, ఎవరు లేరని మా బ్రతుకులు అగమ్యగోచరంగా ఉందని వారు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అభివృద్ధిని నేను చేయాలి నేనే చేయాలి అనే పట్టుదలతో ఏ ఒక్క పని కాకుండా నాయకులు అడ్డుపడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. అవసరాలను బట్టి నాయకులు ఏ పార్టీలో ఉన్నా చివరికి అధికార పార్టీలో ఉండడంతో ఈ సమస్య తలెత్తుతుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. సమస్య ఉందని చెబితే ఏకంగా ఇంటి దగ్గరకొచ్చి బెదిరించే ధోరణితో మాట్లాడుతున్నారంటే అంటే ఇప్పటికే స్వతంత్ర భారతదేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చన్నారు. కేవలం బీసీ సామాజిక వర్గంనన్నే ఉద్దేశంతో నాయకులు ఇలా ప్రవర్తిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. అనేక కుటుంబాలు ఇక్కడ బతకలేకవలసలు వెళ్లి బతకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంద న్నారు. ఇకనైనా అధికారులు ప్రజల అవసరాలు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఒకటి రెండు రోజుల్లోనే బోరు వేయించి నీటి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. దాంతో కాలనీ వాసులు తమ నిరసనను విరమించారు. కార్యక్రమంలో చింతలపాలెం బీసీ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయండి

టిడిపి శ్రేణులకు మంత్రి నారాయణ పిలుపు పలువురు మంత్రులతోపాటు సమీక్షలో పాల్గొన్న వేమిరెడ్డి



**నెల్లూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం** 10న అనంతపురం లో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురంలో ని కడప ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నారాయణ పాల్గొని పలు సూచనలు చేశారు. మంత్రి నారాయణ తోపాటు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, జిల్లా కలెక్టర్ వినోద్, నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నా రు. సభ ఏర్పాట్లకు సంబంధించిన విధి విధానాలపై సమావేశం పలు సూచనలు చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున సభకు రానున్న నేపథ్యం లో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుం డా చూడాలన్నారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టిడిపి ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు..

# ప్రత్యేక గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలకు ప్రాధాన్యం కల్పిస్తాం

- ఎస్టీల భూములను స్వయంగా వెళ్లి పరిశీలిస్తా
- డివిజన్ పరిధిలో పేదవారికి ఇండ్ల పట్టాల మంజూరుకు కృషి : నెల్లూరు ఆర్డీవో ఎస్ఎస్ అనూష వెల్లడి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** డివిజన్ పరిధిలో అర్హత గల పేదలకు ఇండ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తున్నామని నెల్లూరు ఆర్డీవో ఎస్ఎస్ అనూష తెలిపారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం సందర్భంగా తన కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మాదిరి గ్రామాలలో 9 అంకణాలు పట్టణాలలో 6 అంకణాల ఇళ్ల స్థలాల మంజూరుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. అర్హులైన పేదలకు ఇండ్ల పట్టాలు ఇచ్చేందుకు కార్యచరణ రూపొందించామని తెలిపారు. ఇండ్ల స్థలాలు లేని వారు ఆధార్ కార్డు జత చేసి స్థలాల కోసం సచివాలయాలలో నమోదు చేసుకోవాలని కోరారు. తాను 12వ తేదీ వరకు బిజీగా ఉన్నందున, ఆ తదుపరి ప్రత్యేక గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఎస్టీలకు సంబంధించి ప్రత్యేక గ్రీవెన్స్‌లో కోవూరు, ఇందుకూరుపేట, సైదాపురం, రాపూరు మండలాల్లో భూ సమస్యలపై అధికంగా అర్జీలు వచ్చాయని, ఆయా మండలాల భూ సమస్యలపై తాను స్వయంగా వెళ్లి పరిశీలించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా స్పెషల్ గ్రీవెన్స్ ద్వారా దారి సమస్యలు, ఆక్రమణల సమస్యలు, ఇండ్ల స్థలాల సమస్యలు విరివిగా వచ్చాయని వాటన్నింటిని పరిశీలించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ స్థలాలు పరిశీలించి అర్హులైన అందరికి ఇళ్ల స్థలాల మంజూరుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆకట్టుకున్న ర్యాలీ



**ఇనమడుగు(కోవూరు) సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సోమవారం యూరియా వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించడమే కాకుండా పురవీధుల్లో రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు కలిసి పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలోవ్యవసాయ సహాయ సంచాలకులు అనితమండల వ్యవసాయాధికారిణి టి. రజని గ్రామ సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, రైతులు ఉన్నారు.

## జర్నలిస్టుకు 20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన వైకాపా నేతలు



**మనుబోలు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మనుబోలు మండల విశాలాంధ్ర విలేఖరు దాచూరు రవికి ఇటీవల బైకు ప్రమాదంలో గాయపడి ఆపరేషన్ చేసిన విషయం పాఠకులకు విదితమే ఈ క్రమంలో మనుబోలు సీనియర్ నేత అనమాల ప్రభాకర్‌రెడ్డి 10 వేలు పిడూరు మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి 10 వేలు నెల్లూరులోని ఆయన నివాసంలో పరామర్శించి సాయం చేశారు. ప్రమాదం ఏలా జరిగింది. అని విలేఖర్లను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబసభ్యులకు సూచించారు. మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి ఫోన్లో పరామర్శించారు. ఆయనతోపాటు మరో సీనియర్ నేత ముంగర రవీంద్రరెడ్డి ఉన్నారు.

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన నవదుర్గ నృత్య రూపక ప్రదర్శన



**కావలి, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** నెల్లూరు పట్టణం పి ఎస్ ఆర్ కన్వెన్షన్ హాలు నందు బ్యాంక్ ఆఫ్ ఇండియా 120 వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్‌లో కావలి పట్టణం క్రిష్టియన్ పేటలోని సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత, విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్, చిన్నారులు ,శివ తనుశ్రీ, వీక్షిక,భవిష్య, ద్రాక్షాయని,యశశ్రీ విద్య, క్రిష్ణ ప్రియ,మోక్షిక సాయిశ్రీ, దుర్గా పావని, ఖ్యాతి,సుగాత్రిక సాయిశ్రీ, దీక్షిత,అర్షియ, వైష్ణవి లు చేసిన నవదుర్గ ప్రత్యేక నృత్య రూపక ప్రదర్శన చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.కార్యక్రమంలో పాల్గొన్న బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను అభినందించడం జరిగింది సంయుక్త నృత్య కళా నిలయం నాట్య గురువు గంగపట్నం లిఖిత మాట్లాడారు తమ యొక్క నృత్య కళా నిలయానికి అవకాశాన్ని కల్పించిన విశ్రాంత బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఎంతో చక్కగా నృత్య ప్రదర్శన చేసిన తమ నృత్య కళా నిలయం చిన్నారులను అభినందించారు.రాబోవు రోజుల్లో అనేక ప్రదర్శనలు చేసి అందరి ప్రశంసలు అందుకోవారని తెలిపారు.

## యూరియా కోసం రైతులు పాట్లు పడుతున్నారు



**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండలానికి చెందిన రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం యూరియా పంపిణీకి శ్రీకారం చుట్టారు. విషయం తెలుసుకున్న రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్స్‌తో సంబంధిత అధికారుల దగ్గర రావాలని ఆయన అన్నారు. రైతులు అధిక సంఖ్యలో రావడంతో రైతులు బారులు తీరారు. ఈ సందర్భంగా ఏవో విజయభాస్కర్ మాట్లాడుతూ ఉదయగిరి మండలానికి 18 టన్నులు యూరియా వచ్చిందని 400 బస్తాలు ఏరియా వచ్చినట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## ఘనంగా వైసీపీ మండల కన్వీనర్ జన్మదిన వేడుకలు



**బిట్రగుంట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** బోగోలు మండల వైసీపీ కార్యాలయంలో సోమవారం వైసీపీ మండల కన్వీనర్ ఎం. వీరరఘు యాదవ్ జన్మదిన దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు, కార్యకర్తలు కేకును కట్ చేసి శుభా కాంక్షలు తెలియజేసారు.

## రైతులకు అండగా అన్నదాత పోరు

– వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నోటి వెంకటేశ్వర్ రెడ్డి




**లింగసముద్రం,సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల తో ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగే అన్నదాత పోరును రైతులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని మండల పార్టీ కన్వీనర్ నోటి వెంకటేశ్వర రెడ్డి పిలుపునిచ్చారు. కందుకూరు పట్టణంలోని అంబేడ్కర్ బొమ్మ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కార్యక్రమం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి తో వెంకటేశ్వర రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల్లో రైతులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పరిశీలికులు సూచించారని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు ఈ ప్రభుత్వం నుండి కనీస మద్దతు కరువై ఆవేదనతో సతమతమవుతున్న రైతుల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గొంతుకను వినిపించాలని.అన్ని గ్రామాల నుంచి రైతు సంఘాల నాయకులు, రాష్ట్రస్థాయి అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లాస్థాయి అనుబంధ విభాగాల నాయకులు , మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ మండల అధ్యక్షులు,సర్పంచులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులకు పాల్గొని రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఎరువుల వాడకంపై రైతులకు శిక్షణ



**దగదర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని చెన్నూరు గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చక్రవర్తి, వ్యవసాయాధికారి మాట్లాడుతూ వ్యవసాయంలో ఎదురయ్యే వివిధ రకాల సమస్యలు, వాటి పరిష్కారాల గురించి తెలియజేశారు. ముఖ్యంగా అధిక మోతాదులో యూరియా వాడడం వలన పురుగులు, తెగుళ్ళ ఉధృతి ఎక్కువ అవడమే కాకుండా మిగిలిన పోషకాలు మొక్కకు అందుబాటులో లేక ఖర్చులు పెరగడమే కాకుండా దిగుబడి కూడా గణనీయంగా తగ్గుతందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ వివిధ పంటలలో సేంద్రియ పదార్థాం యొక్క ప్రాముఖ్యత, జీవన ఎరువుల వలన మనం వాడే రసాయన ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా సమర్థవంతమైన ఎరువులు, యాజమాన్యాన్ని చేపట్టవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత ఏపీ సీఎన్ఎఫ్ వారి ద్వారా ప్రకృతి వ్యవసాయం మీద అవగాహన కల్పిస్తూ రసాయ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ నాయక్, సర్పంచ్ సిద్దారెడ్డిపాలెం, ప్రసాద్ నాయక్, డైరక్టర్ ఏఎంసీ కావలి, పాపాన మల్లిఖార్జున్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు హరిచందన, ఎంటీఎల్, జగపతి ఎంటీ మీరయ్య, మాధవ, సుధీర్, వీపీఏలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## యూరియా వాడకాన్ని తగ్గించేలా రైతులు చొరవ తీసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** వ్యవసాయం సాగుచేసే రైతులు వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు వాడుకోవాలని దీని వలన సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా చీడపీడలు అధికంగా సోకే అవకాశం ఉండదని వ్యవ సాయ సహాయ సంచాలకులు అనిత అన్నా రు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ ంలో యూరియా వాడకంపై రైతులకు అవ గాహన కల్పించే కార్యక్రమంసోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అధికంగా యూరియా వాడడం తగ్గించాలని, ఎకరానికి కేవలం మూడు బస్తాలు మాత్రమే వాడుకోవాలన్నారు. అధికంగా యూరియా వాడడం వలన మొక్క ఏపుగా పెరిగి ఆకు ముదురుపచ్చగా మారి చీడపీడలు ఆశించే అవకాశం ఉంటుందన్నారు. ఈ కారణంగా పురుగుమందుల వినియోగం ఎక్కువ అవుతుందన్నారు. దీని వలన రైతుకు సాగు ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు యూరియా వాడకం తగించి పీఎండీఎం కిట్స్, జీవన ఎరువులు , పీఎస్‌బీ, కేఆర్‌బీ వాడడం వలన భూమిలోనికి భాస్వరం, పొటాష్‌ను మొక్కకుఅందుబాటులోకి తీసుకువస్తాయన్నారు. ముఖ్యంగా పీఎండీఎస్ కిట్స్ విత్తనాలు చల్లినట్లయితే మట్టిలోని వివిధ రకాల పోషకాలు మొక్కకు అందుబాటులోకి తెస్తుందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి టి. రజని మాట్లాడుతూ అధిక యూరియా వాడడం వలన వాయు కాలుష్యం, నీటి కాలుష్యం కూడా ఎక్కువవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, రైతులు ఉన్నారు.

## జిల్లా వాలీబాల్ లో సత్తా చాటిన విద్యార్థులు




**కొడవలూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**కొడవలూరు మండలం రాజుపాలెం జీవన జ్యోతి కళాశాల విద్యార్థులు జిల్లా వాలీబాల్, క్రికెట్ పోటీలలో మొదటి స్థానంలో సత్తా చాటిన విద్యార్థులు. నెల్లూరులో జరిగిన వైయస్పిఎ 2025 ఆధ్వర్యం లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ మరియూ క్రికెట్ పోటీలలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు కాలేజీ తరుపున అభినందనలు తెలిపిన ప్రిన్సిపాల్, ఏవో మరియు బోధన సిబ్బంది మరియూ విద్యార్థిని విద్యార్థులు.

## తిరుమలపురంలో అక్రమంగా జామాయిల్ నరికివేత



**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని తిరుమలాపురంలోని సర్వేనెంబరు 274, 297, 304 తోటలలో ఉన్న జామాయిల్ కర్రను ఓ వ్యక్తి అక్రమంగా కొట్టి తరలించడాన్ని అడ్డుకున్న గ్రామస్తులు. ప్రభుత్వంకు సంబంధించిన భూముల్లో ఉన్న జామాయిల్ కర్ర తరలింపు పై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు. గ్రామస్తులు సమాచారం మేరకు సంఘటన స్థలానికి వీఆర్వో రాజేష్ ఘటన స్థలానికి చేరుకొని పనులను నిలిపి వేశారు. ఇది ఎక్కడి చోద్యం అని గ్రామస్తులు నాలుక కొరుక్కుంటున్నారు. సంబంధిత అధికారులు రెవెన్యూ సిబ్బంది ఇలాంటి ఘటనలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పంచాయతీ పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచాలి



**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోని పారిశుధ్య కార్మికులు గత కొన్ని ఏళ్లుగా పారిశుధ్య పనులు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాకు జీతాలు పెంచాలని డివిజనల్ పంచాయతీ అధికారికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ నిధులలో నుంచి మాకు వేతనాలు ఇస్తున్నారు, అవి మాకు సరిపోవడం లేదు, కావున జీతం పెంచాలని అలాగే నిత్యవసర సరుకులు ఎక్కువ ధరలు కావున మేము మా పిల్లలు ఒక పూట పస్తులుండాల్సిందని అన్నారు. రూ.6వేల నుంచి 10వేలకు పెంచి జీవో కూడా విడుదలైందని, అలాగే ప్రతి సంవత్సరం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.90వేలు గ్రామ పంచాయతీ నిధులలో కలిపి వస్తున్నాయని అన్నారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయు అనుబంధ సంస్థ డీపీఓ ఇచ్చిన సర్క్యులర్‌లో రూ.10వేలు పెంచామని ఇచ్చి ఉన్నారు. డివిజనల్‌పంచాయతీ అధికారి వారికి మన డివిజన్లో ఉన్న పంచాయతీ కార్మికులు హరితహారం 10వేలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కరిముల్లా, సీఐటీయు నాయకులు గద్దం నాగేశ్వరరావు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కావలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో కావలి ఉదయగిరి బ్రిడ్జి కు దక్షిణం వైపున సుమారు 55-60 సంవత్సరముల వయస్సు కలిగిన గుర్తుతెలియని మగ వ్యక్తి పూరి ఎక్స్‌ప్రెస్ రైలు రాకను గమనించి ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతో రైలు కిందపడి మృతి చెందడం జరిగిందని కావలి రైల్వే ఎస్సై కె. వెంకట్రావు సోమవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మృతుడు తెలుపు రంగు అరచేతుల చొక్కా, పిస్తా గ్రీన్ కలర్ లుంగీ మరియు పచ్చ ఎరుపు గీతాలు కలిగిన బులుగు రంగు నిక్కర్ ధరించి ఉన్నాడన్నారన్నారు. మృతుడి వద్ద చెన్నై సెంట్రల్ నుండి ఒంగోలు వరకు వెళ్ళు టికెట్ ఉన్నది దీని ఆధారంగా సదరు మరణించిన వ్యక్తి ఒంగోలు పరిసర ప్రాంతాలకు చెందినటువంటి వ్యక్తి అయి ఉండవచ్చునని భావించడమైందన్నారు. ఈ వ్యక్తి నడుముకు నేవీ బులుగు రంగు బెల్ట్ ధరించి ఉన్నాడు. ఇతనికి చాతిపై ఇదివరకు ఆపరేషన్ చేసినటువంటి మార్క్ కలదు మరియు వీపుపై పెద్ద కనిత కలదన్నారు సదరు వ్యక్తి వివరములు తెలిసినవారు కావలి రైల్వే ఎస్సై కె. వెంకట్రావు ని సంప్రదించి. సెల్ నంబర్ 9440627648 కు తెలియజేయగలరని తెలిపారు.

## శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయంలో గ్రహణం అనంతరం పూజలు

**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిదిలోని గండిపాలెం జలాశయం సమీపంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున విశేష పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం కారణంగా ఆదివారం ఆలయాన్ని మూసివేశారు. గ్రహణం ముగిసిన తర్వాత సోమవారం తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందాలని పూజారులు తెలిపారు.

## మందులు, వైద్య పరికరాలు , అన్ని ఆరోగ్య సంరక్షణ భాగాలపై జి ఎస్ టి ని పూర్తిగా తొలగించాలి

**బిట్రగుంట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:**మందులు, వైద్య పరికరాలు మరియు అన్ని ఆరోగ్య సంరక్షణ భాగాలపై వస్తువులు,సేవల పన్ను (జీఎస్‌టి) విధించడాన్ని పునఃపరిశీలించాలని జన స్వాస్థ్య అభియాన్ అనుబంధ సంస్థ అయిన ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, కామేశ్వరరావు లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు సోమవారం వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేసారు. ఈ క్లిష్టమైన సమస్యను గతంలో పదేపదే ఆర్థిక మంత్రిత్వ శాఖ దృష్టికి తెచ్చామని. దేశం అంతటా లక్షలాది మంది రోగుల సంక్షేమం కోసం దాని ప్రాముఖ్యతను మరొకసారి మీ దృష్టికి తీసుకొని వస్తునమన్నామని వారు గుర్తుచేశారు.మందులు,వైద్య పరికరాలు విలాస వస్తువులు కావని, ప్రాణాలకు ముఖ్యమైన జీవనాధారాలు. ముఖ్యంగా రక్తపోటు, మధుమేహం, దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి (సి కె డి ), క్యాన్సర్ లాంటి ప్రాణాంతక, దీర్ఘకాలిక వ్యాధులతో పోరాడుతున్న రోగులు దీర్ఘకాలిక చికిత్స పై ఆధారపడతారు.వీటి వలన వారి ఆర్థిక స్థోమత వారి మనుగడకు తీవ్రమైన అంశంగా మారుతుంది. ప్రస్తుత జి ఎస్ టి ఫ్రేమ్‌వర్క్ అనవసరమైన ఆర్థిక భారాన్ని విధిస్తుంది. ఇది ఇప్పటికే దీర్ఘకాలిక వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారిపై ఖర్చులను మరింత పెంచుతుంది. 33 ఔషధాలపై జి ఎస్ టి తొలగింపుతో సహా జి ఎస్ టి స్లాబ్‌లను పునర్నిర్మించాలనే ఇటీవలి ప్రభుత్వ నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నామన్నారు.అయితే సరళింపు చేసిన మందులు మరియు వైద్య పరికరాలు మొత్తం వైద్య మార్కెట్లో ఆరు శాతం మాత్రమే ఉన్నందున మరియు దిగుమతి చేసుకున్న ఔషధాలను ఇది ఎలా ప్రభావితం చేస్తుందనే దానిపై స్పష్టత లేకపోవడం వల్ల రోగులకు వాస్తవ ప్రయోజనాన్ని అందించడం ప్రశ్నార్థకంగా ఉందన్నారు. కాబట్టి మేము ఆందోళఆందోళను తెలుపుతున్నాం. జి ఎస్ టి రేట్లలో ఇటీవలి తగ్గింపులు ఉన్నప్పటికీ, ఔషధ ధరలలో ఆటోమేటెడ్ 10 నిరంతర వార్షిక పెరుగుదల ఏదైనా సంభావ్య ఉపశమనాన్ని దెబ్బతీస్తుంది. ఈ పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం, సరిపోని నియంత్రణతో కలిసి, రోగులు అసమాన ఖర్చు భారాన్ని మోస్తున్నారని నిర్ధారిస్తుంది. ఆసుపత్రిలో చేరడం సహా అన్ని ఆరోగ్య సంరక్షణ భాగాలపై సున్నా జీఎస్టీ పద్ధతిని తేవాలని, అప్పుడే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందేలా జరుగుతుందని ప్రజారోగ్య వేదికగా మేము తెలియజేస్తున్నాం. పి.పి.పి పద్ధతి కింద వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని వెంటనే నిలిపివేయాలని మరియు ఆరోగ్యశ్రీ పథకంలో బీమా కంపెనీల ప్రమేయాన్ని వెంటనే నిలిపివేయాలని ప్రజా ఆరోగ్య వేదికగా డిమాండ్ చేస్తునామన్నారు.

## క్యాస్ట్ సర్వేకు ప్రజలు సహకరించాలి



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి క్యాస్ట్ సర్వే నిర్వహిస్తున్నారని, దీనికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈ క్యాస్ట్ సర్వే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి సంబంధించిన క్యాస్ట్ సర్వేను నిశితంగా పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఎవరైనా రానున్న రోజుల్లో క్యాస్ట్ సర్టిఫికేట్ కోసం సచివాలయానికి వెళ్లే అప్పటికప్పుడే వాటిని డౌన్‌లోడ్ చేసి ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ కార్యక్రమానికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు.

## జీవనోపాధులు పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** జిల్లాలోని పొదుపు గ్రూపు మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని వారు మరింత అభివృద్ధిలోకి వచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని లైవ్‌లీ హుడ్ డీపీఎం మధుసూదన్‌రావు అన్నారు. కోవూరు మండల పరిధిలోని గుమ్మలదిబ్బ , పడుగుపాడు, కోవూరు, తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని స్వయం ఉపాధి రంగాలపై పెట్టుబడులు పెట్టిన మహిళా గ్రూపుల ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకుని వాటి ద్వారా సెంట్రింగ్, కర్రీస్ పాయింట్, పశు పోషణ, కోళ్ల పెంపకం, తదితర వాటిని చేపట్టారన్నారు. ప్రస్తుతం అటువంటి వారికి ఇంకా నిధులు అవసరమైతే వారికి రూ.2 నుంచి 3 లక్షల మేర రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆ విధంగా అర్హత ఉన్నవారిని గుర్తించి వారి జీవనోపాధులను మరింత అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు డీఆర్‌డీఏ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏపీఎం సుబ్బరాజు, సీసీలు మురళి, రాజశేఖర్, రాము, శోభ, తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువత ఉచిత ఉపాధి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** గ్రామీణ యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల యోజన ద్వారా కంప్యూటర్ వృత్తి నైపుణ్య కోర్సుల నందు శిక్షణ వసతి ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందనిఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ నైపుణ్యత కలిగిన అధ్యాపకుచే శిక్షణ కంప్యూటర్, ఆంగ్ల భాషపై మరింత అవగాహన కల్పించడం వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. ప్రతి తరగతి గదుల్లో డిజిటల్ ప్రొజెక్టర్, ఇంటర్నెట్ , వీడియో ద్వారా ఆధునిక పద్ధతిలో నైపుణ్య శిక్షణ, ప్రతి అభ్యర్థికి అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఉచితంగా అందించేందుకు కంప్యూటర్ ల్యాబ్‌లు కూడా ఉన్నాయన్నారు. ఆధునిక వసతులతో కూడిన విశాలమైన తరగతి గదులు గల భవన సదుపాయంలో ఈ ఉపాధి కల్పన శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఉచిత వసతి , భోజనం నూరుశాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా తమ శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలపరిమితి మూడు నెలలుగా ఉంటుందని, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పది, ఆపై పాసైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు నిరుద్యోగ యువతీ యువకులు ఆధార్, కార్డు, రేషన్ కార్డు, ఓటరు కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు, విద్యార్హత పత్రాలతో అందజేయాలన్నారు.

## అధిక యూరియా వాడడం వల్ల రైతుకు నష్టం

**చేజర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో ఎడగారు వరి సాగు చేసుకుంటున్నటువంటి రైతులు అధిక యూరియా వాడకం వలన రైతుకు నష్టం వాటిల్లుతుందని వాటి పరిణామాలపై అవగాహన సదస్సు రైతు సేవా కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయశాఖ అధికారి బి జ్యోష్ణ తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతు అధికంగా యూరియా వినియోగం వలన భూమిలో ఆమ్లతత్వం పెరిగి పోషకాలు అందుబాటులో లేకుండా ఉంటాయని తెలియజేశారు. నీటి మరియు నేల కాలుష్యం అధిక మవుతుంది. పైరు ఎపుగా పెరిగి చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తెలిపారు. తద్వారా రైతులు పురుగు మందులు అధికంగా వాడవలసి వస్తుందని తెలియజేశారు. కనుక సేంద్రియ ఎరువుల వాడి యూరియా వినియోగం తగ్గించాలని సూచించడం జరిగింది. సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం చేసినట్లయితే నేల గుల్లబారి పోషకాలు అందుబాటులో ఉంటాయని అదే విధంగా పిఎండిఎస్ కిట్టు వినియోగిస్తు 365 రోజులు నేలను పచ్చగా ఉంచుటకు వీలు ఉంటుందని తెలియజేశారు. అంతకు ముందు అధిక మోతాదులో యూరియా వాడకం వల్ల రైతులకు నష్టం చేకూరుతుందని ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ సుజాత, వ్యవసాయ శాఖ అధికారులు సుబ్బయ్య,చెంచయ్య, మేఘన, మరియు పొదుపు సంఘాల మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ఆస్తిని తిరిగి ఇవ్వాలంటున్న తండ్రి




**కావలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** ఆస్తి వ్రాసి ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి మూడు సంవత్సరాల తర్వాత మా తండ్రి సింగంశెట్టి వెంకట నారాయణ ఇచ్చిన ఆస్తిని తిరిగి ఇచ్చేయాలంటూ ఆర్డీవో కు ఫిర్యాదు చేసి వేధిస్తున్నారని కొడుకులు సింగంశెట్టి వెంకట మధుసూదన్, నాధమణి, కోడళ్ళు సింగం శెట్టి మంజూష, స్వాతి తెలిపారు. పట్టణంలోనే స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు సోమవారం వారు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు గతంలో మా అమ్మ ని తరచూ మా నాన్న సింగంశెట్టి వెంకట నారాయణ వేధిస్తూ ఉండేవారని ఆయన వేధింపులు తాళలేక మా అమ్మ గత మూడు సంవత్సరాల క్రితం ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకుని చనిపోయిందన్నారు. ఆమె చనిపోయో ముందు ఆమె రాసిన లెటర్లు సైతం ఉన్నాయన్నారు .అయినా అప్పుడు మా నాన్నగారి మీద మేము ఎటువంటి కేసు పెట్టకుండానే సర్దుబాటు చేసుకుని ఆయనను మంచిగానే చూసామన్నారు. అయితే ఆ తరువాత ముగ్గురు కొడుకులు అయినా మాకు ఎవరికి వారి ఆస్తుల వాటాలను మాకు పంచి రిజిస్ట్రేషన్ కూడా ఆయనే చేశారన్నారన్నారు. అలానే మా నాన్న వాటా క్రింద 70 లక్షల వరకు తీసుకుని మా దగ్గర ఉండమన్నా ,ఉండకుండా ఆయన పెద్దపవని లోని వారి అక్క దగ్గర ఉంటానని వెళ్లిపోయారన్నారు. అయితే ఇటీవల కాలంలో ఆయన తిరిగి నా ఆస్తులు నాకు ఇవ్వాలంటూ ఆర్డిఒకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఆస్తులలో మా అన్న వెంకట రాజేష్ మా నాన్నతో కలిసి ఈ పన్నాగం పన్ని మమ్మల్ని వీధిన పడేస్తున్నరని తెలియజేశారు. ఇచ్చిన ఆస్తి ఇద్దరు కొడుకులు దగ్గర నుంచే మా నాన్న డిమాండ్ చేస్తున్నారని మా అన్న ఆస్తిని అడగటం లేదని తెలిపారు. మా నాన్నను మేము ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా చూసుకుంటామని తెలిపినా వినడం లేదని కేవలం ఆస్తి కోసమే ఆయన ఇలా వేధిస్తున్నారని మాకు మా బిడ్డలకు ,ఏమి జరిగినా మా అన్న వెంకట రాజేష్, మా నాన్న వెంకటనారాయణ మాత్రమే కారకులవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కూడా స్పందించి వాస్తవాలను విచారించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు.

## నేలటూరులో 65 మందికి వైద్య ఆరోగ్య పరీక్షలు



**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని నేలటూరులో సోమవారం మండల వైద్యాధికారిణి శివకల్పన 104 వాహన ద్వారా 65 మందికి ఉచితంగా వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత చేతుల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అందించే వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు లో సింగిల్ ఫేస్ అదనపు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**బిట్రగుంట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ లోని, కొత్తూరు గ్రామంలో నూతన సింగిల్ ఫేస్ 25 కె వి ఏ అదనపు ట్రాన్ఫార్మర్ను సోమవారం ఏర్పాటు చేసినట్లు ట్రాన్సకో ఏఈ జడరాయ తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల టీడీపీ అధ్యక్షు, కార్యదర్శులు ఎం. నాగేశ్వరరావు, ఎల్. సుదీర్ బాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంపై చర్యలు: తహసీల్దార్



**సైదాపురం, సెప్టెంబర్8, ప్రభాతవార్త :** మండలంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహసీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. గ్రీవెన్స్‌డే సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి ఆమె అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లోని దారి సమస్యలు, భూ సమస్యలు, పలు రెవెన్యూ సమస్యలపై అర్జీలు రావడం జరిగిందని, వెంటనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయ కూరగాయల స్టాల్స్ ఏర్పాటు



**దగదర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలోని దగదర్తి పీహెచ్‌సీ, ఎమ్మార్వో ఆఫీసు నందు ప్రతి సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆకు కూరలు, కూరగాయాలు, పండ్లు, వాల్యూ ఆడెడ్ ప్రొడక్ట్స్, కషాయాలు, నిత్యవసర సరుకులను స్టాల్ రూపంలో పెట్టడం జరిగింది. ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయాలు, నిత్యవసర సరుకులు అందరికి అందుబాటులో ఉండాలని వాటి మీద అవగాహన ప్రజలలో రావాలని స్టాల్స్ నిర్వహించడం జరుగుతుంది. మోడల్ మండల టీం లీడర్ అయిన హరిచందన మాట్లాడుతూ ప్రస్తుతం పురుగు మందులు వాడిన కూరగాయాలు తినడం వలన అనారోగ్యాలు ఎక్కువ అవుతున్నాయి. కావున అందరికి ప్రకృతి వ్యవసాయంలో పండిన వస్తువులు, కూరగాయాలు అందుబాటులో ఉండడానికి గ్రామంలో పెరటి తోటలు వేసుకోవాలని చెప్పడం జరిగింది. అదే విధంగా ఆఫీసు పరిధిలో ఉన్న కుటుంబాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు వస్తున్న వారందరూ వీటిని కొనుగోలు చేసుకోవడం జరుగుతుంది. ప్రకృతి వ్యవసాయంలో పని చేస్తున్న సిబ్బంది, గ్రామంలోని రైతులు చేత న్యూట్రి గార్డెన్స్, ఏటీఎం మోడల్స్ వేపించి వాటిని సేకరించి మార్కెటింగ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి హాజరైన వాళ్ళు మెడికల్ సూపర్‌వైజర్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్వణయించిన గిట్టుబాటుధరకే ధాన్యం కొనుగోలు చేయాలి



**ఆత్మకూరు ,సెప్టెంబరు8,ప్రభాతవార్త :** ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటుధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలా చేయని వ్యాపారస్తులపై , మిల్లర్లపై క్రిమనల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యామాల మధు మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో ఆగస్ట్ 15వ తేదీ నుండి యడగారు పంట మార్కెట్లోకి వస్తోంది. ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఆత్మకూరు సంగం మండలాల్లో పంట దిగుబడి అధికంగా ఉంది. అందులో ముఖ్యంగా కెఎన్ఎం1638, ఎంయుటి 1010, కెఎన్ఎం733 సాగుచేస్తున్నారు. దళారులు , మిల్లర్లు వారు పుట్టి 16వేల రూపాయలకు కొంటున్నారు. బయట రాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక తెలంగాణా నుండి వ్యాపారస్తులు వస్తున్న విషయం రైతులకు తెలియడం లేదు. వీరు నేరుగా రైతుల వద్దకు రావడం లేదు కొన్ని ప్రాంతాల్లోని బ్రోకర్లు వారి ఏజెంట్లను పంపి దళారుల ద్వారా ధాన్యంతీసు కుంటున్నారు. వీరు కూడా తడిపేరుతో ధాన్యాన్ని అదనంగా తీసుకుంటున్నారు. బయట రాష్ట్రాల్లో మన ధాన్యానికి మంచి డిమాండ్ ఉందని, అయినా రైతులకు గిట్టుబాటు ధర అందడం లేదని , ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుంటే రైతు తీవ్రంగా నష్టపోతున్నాడని అందులోను కౌలు రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారవుతుందన్నారు. రైతులే దేశానికి వెన్నెముక అని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమానికి , వారి అభివృద్ధికి మాత్రం వెనుకడుగువేస్తున్నారని రైతులు ధాన్యాన్ని స్వేచ్ఛగా గిట్టుబాటు ధరకఉ కొనుగోలు చేసే వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఇండ్ల అంకమ్మ, టౌన్ నాయకులు ఎన్.కొండయ్య, రైతులు పాల్గొన్నారు.

## అనధికారికంగా పండించిన పంట అమ్మకానికి అనుమతి

– పొగాకుబోర్డు సూపర్నెంట్ రాజశేఖర్



**మర్రిపాడు ,సెప్టెంబరు8,ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలో అధికంగా పండించిన , అనధికారికంగా పండించిన పొగాకు అమ్మకానికి భారత వాణిజ్యమరియు పారిశ్రమల శాఖ అనుమతి ఇచ్చారని డిసిపల్లి పొగాకు బోర్డు సూపర్నెంట్ జి.రాజశేఖర్ తెలిపారు. ఈ ఆదేశాల తో పొగాకు బోర్డు అనుమతించిని పరిమితిలో 10శాతం అధిక ఉత్పత్తి వరకఉ ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సాధారణ సర్వీస్ చార్జీతోను, 11శాతం నుండి 20శాతం అధిక ఉత్పత్తి వరకు సాధారణ సర్వీస్‌చార్జీతో పాటు అదనపు సర్వీస్ చార్జ్ 2శాతం,కిలో ఒక్కరూపాయి వంతున , 20శాతంపైన అధిక ఉత్పత్తి అమ్మకానికి సాధారణ సర్వీస్ చార్జ్ 1శాతంతోపాటు అదనపు సర్వీస్ చార్జీ 3శాతం , కిలోకి 1రూపాయి అపరాధ రుసుము ఉంటుందని రాజశేఖర్ తెలిపారు. అధికంగా పండించిన పొగాకు అమ్మకాలు ప్రారంభించబడినాయని రైతులు పలొగాకు బోర్డును సంప్రదించి అధికంగా పండించిన పొగాకు అమ్మకానికి దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఒక్కసారి మాత్రమే స్వీకరించబడుతుందని కావున రైతులు వారి వద్ద ఎంత అధిక పొగాకు ఉందో చూసుకొని ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలన్నారు. వాణిస్య సరళిలో పెంచేనారుమడికి అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని లేకుంటే పొగాకు బోర్డు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని అటువంటి రిజిస్ట్రేషన్ చేసుకొని నారుమడి రైతుల వద్ద ఎవరు నారు కొనుగోలు చేయబడదని , వాణిజ్య సరళిలో నారు కొన్న రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని రాజశేఖర్ తెలిపారు.

## అన్నదాతపోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన వైసిపి నాయకులు



**ఆత్మకూరు,సెప్టెంబరు8,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రైతుల ఎరువుల కోతల పై మంగళవారం జరిగే అన్నదాత పోరు పోస్టం ను సోమవారం ఆత్మకూరులోని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని, ఎరువులను పక్కదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించఆలని, ఉచిత పంటల భీమా పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి ఆర్‌డిఒకు వినతిపత్రం అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సి.హెచ్ .ఆదిశేషయ్య, రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైఎస్ఆర్‌సిపి కన్వీనర్లు నాగుల పాటి ప్రతాప్‌రెడ్డి, చెన్ను వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్గనైజ ేషనల్ కార్యదర్శి పులిమి వెంకటరమేష్‌రెడ్డి, మున్సిపల్ విభాగ కన్వీనర్ చెరుకూరు కామాక్షయ్యనాయుడు, ఎం.డి.ముజీబుల్లా, నాయకులు సురేంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, తోడేటి మణి, కొండా చినవెంకటేశ్వర్లు, జమ్ము, సుబ్రహ్మణ్యం రరెడ్డి, విష్ణు, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వమిత్ర సర్వేపై పూర్తిస్థాయిలో అవగాహన



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన స్వమిత్ర సర్వేపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ సచివాలయంలో ఈ సర్వేకు సంబంధించి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన సర్వేయర్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సోమవారం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సర్వేయర్ మాట్లాడుతూ ఈ సర్వేను ఏ విధంగా చేపట్టాలి.. అనంతరం వాటిని ఏ విధంగా యాప్‌లో నమోదు చేయాలనే అంశాలపై మరింత అవగాహన చేసుకోవాలన్నారు. ఈ స్వమిత్ర సర్వే పూర్తయితే ఇది గ్రామంలోని ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## యూరియా అధిక వాడకంపై రైతులకు అవగాహన



**సైదాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పొలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి రైతులతో యూరియా వాడకంపై సోమవారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూరియాను సరైన పరిమాణంలో వాడాలని సూచించారు. అలా వాడకుండా యూరియాను అధికంగా వాడినట్లయితే నేల సారవంతం తగ్గిపోతుందని అన్నారు. పర్యావరణ కాలుష్యం, నీటి వనరుల కలుషితం, ముఖ్యంగా పంటకు రోగాలు, కీటకాలు బెడద ఎక్కువగా ఉంటుందని ఆమె రైతులకు సూచించారు. అనంతరం రైతులు వేసిన పంటలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పి.రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

## నల్లతుమ్మ చెట్లను అక్రమంగా నరికివేయడంపై ఫిర్యాదు

– చెరువును ధ్వంసం చేయడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం



**దగదర్తి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామ చెరువు పరిధిలో యధేచ్ఛగా గత కొంత కాలం నుండి అక్రమంగా నల్లతుమ్మ చెట్లను రవాణా చేస్తూ చెరువు కట్టను ధ్వంసం చేసిన విషయంపై సోమవారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి రవీంద్రనాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, మండల టీడీపీ యువ నాయకులు భానుచందర్ టీడీపీ శ్రేణులతో కలిసి అధికారులను కలిశారు. అక్రమ రవాణా కోసం చెరువు కట్టను రెండు చోట్ల జేసీబీ సహాయంతో ట్రాక్టర్లులోనికి వెళ్లే విధంగా ధ్వంసం చేయడంతో సమీపంలో గల పాత హరిజనవాడ, పాతూరు ప్రాంతాలు వరదల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. కొంత మంది స్వలాభం కోసం చెరువు కట్టను నాశనం చేయడం, చెరువులో ఉన్న నల్లతుమ్మ చెట్ల కట్టెలను అమ్ముకోవడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దగదర్తి– రాచర్లపాడు కెనాల్, దగదర్తి ట్యాంక్ నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు మండల తహసీల్దార్‌కి, పోలీసు యంత్రాంగానికి వినతిపత్రం అందజేయడం జరిగింది. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వారికి సమస్యను వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ చెరువు కట్టను నాశనం కాకుండా చూడాలని, అలాగే అక్రమంగా రవాణా చేస్తున్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు టీడీపీ శ్రేణులు కంచర్ల కృష్ణ, వట్టిగుంట గోపాల్, వర్తినేని కృష్ణ, పేపర్ల సూరిబాబు, వడ్డే రమేష్, మారెళ్ళపాడు కృష్ణ, చెన్నూరు రమణమ్మ, మన్నూరు రమణయ్య, అంకబాబు, కొత్త వెంకటరావు, ప్రభాకర్, ఎం.చందు, కొత్త హజరత్తయ్య, ఎం.వెంకటేశ్వర్లు, తిరుపతి, పెంచలయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## సంప్రోక్షణ అనంతరం తెరిచిన కొండ బిట్రగుంట ఆలయం

**బిట్రగుంట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానం సోమవారం సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరిచి భక్తులను దర్శనంకు అనుమతి ఇచ్చారు. ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా దేవస్థానం ను ఆదివారం మధ్యాహ్నం మూసివేసిన విషయం విధితమే.

## రైతు పోరు విజయవంతం చేయండి

**బిట్రగుంట సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** బోగోలు మండల వైసీపీ నాయకులకు కార్యకర్తలకు సర్పంచ్లకు ఎంపీటీసీ సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కావలి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ప్రస్తుత నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనలతో 9వ తారీకు అనగా మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అన్నదాతకు అండగా రైతు పోరు రైతు పోరు కార్యక్రమం నిర్వహించబడును ఈ కార్యక్రమానికి మండలంలోని నాయకులతో పాటు ముఖ్యంగా రైతు సోదరులందరూ కూడా మంగళవారం ఉదయం 9 గంటలకు కావాలలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపం వద్దకు విచ్చేసి ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇచ్చు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మండల వైసీపీ కన్వీనర్ ఎం. వీరరఘు యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## వేములపాడు వైసిపి సానుభూతిపరులు జనసేనలో చేరిక



**జలదంకి, సెప్టంబర్ 8, ప్రభాతవార్త :** జలదంకి మండలం వేములపాడు పంచాయతి పరిధిలోని వైకాపా సానుభూతిపరులు సోమవారం జనసేనపార్టి తీర్ధంపుచ్చుకున్నారు.ఆపార్టీ ఉదయగిరి నియోజకవర్గ పిఒసి కొట్టే వెంకటేశ్వర్లు వారికి పార్టి కండువాలుకప్పి ఆహ్వానిం చారు.వేములపాడు జనసేన నాయకులు మాధవ,వెంకట్రావు ఆద్వర్యంలో వారు పార్టీలో చేరారు.నియోజకవర్గ సీనియర్ నాయకుడు నిమ్మలపల్లి రామచైతన్య సూచనలతో చేరికలు జరిగాయని ఆపార్టినేతలు పేర్కొన్నారు.దాదాపు 20 కుంటుబాలవారు జనసేనలో చేరడం వేములపాడు పంచాయతిలో వైసిపికి పెద్దషాక్ తగిలినట్టయిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పరిపాలనాధక్షతకు ఆకర్షితులై ప్రజలు పార్టీవైపు మొగ్గుచూపు తున్నారని అన్నారు.రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇది స్పష్టమౌతుందని చెప్పారు. పల్లెప్రాంతాలలో పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని అందరు బలపరుస్తున్నారని ఉపముఖ్య మంత్రిగ ఆయన తీసుకుంటున్న ప్రజోపకార నిర్ణయాలతోనే ఇదిసాధ్యమౌతుందని వివరించారు.రాబోయే కాలంలో మరింతగ చేరికలు వుంటాయన్న అభిప్రాయాన్ని కొట్టే వ్యక్తపరచారు.ఈకార్యక్రమంలో జలదంకి సొసైటి డైరెక్టర్ జానీభాష,నాయకులు తొట్టెంపూడి రఘు,చామదల శ్రీనివాసులు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మోతాదుకు మిచి యూరియావాడితే తెగుళ్లు అధికం



**కలిగిరి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త;** వ్యవసాయం చేసే రైతన్నలు పైర్లకు తగినం యూరియా మాత్రమే వాడాలంటూ మండల వ్యవసాయాధికారులు అవగాహనా ర్యాలీ చేపట్టారు. సోమవారం మండంలోని అనంతపురం సచివాలయ పరిదిలో రైతులతో కలసి వ్యవసాయాధికారులు అవగాహనా ర్యాలీ నిర్వహిఒచారు. ఈసందర్భంగా రైతులనుద్దేసించి మాట్లాడుతూ వ్యవసాయ పంటలకు అవసరమై నతమా త్రమే యూరియా వాడాలన్నారు. దానికన్నా అధిక మోతాదు వాడినట్లైతే అత్యదికంగా తెగుళ్ల సంబవి స్తాయన్నారు. మరియూ యూరియా అధికంగా వాడినందువల్ల భూసారంకూ డాతగ్గి పోతుం దన్నారు.దీనిపై రైతులు అవగాహన పెంచుకోవాలన్నారు. మోతాదుకు మించి యూరియా వాడరాదని రైతులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలోకలిగిరి మండల వ్యవసాయాధికారి జహీర్, శిద్దనకొండూరు పిఎసియస్ అధ్యక్షు లు కృష్ణజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధితుని ప్రాణాలను కాపాడిన రెడ్ క్రాస్ సభ్యులు



**కావలి, నెంబర్ 8, ప్రభాతవార్త:** కావలి కి చెందిన యల్ఐసి ఏజెంట్ శ్రీనివాసులు జలదంకి నుండి కావలికి వస్తూ, ఆదివారం రాత్రి గంటలకు జమ్మలపాలెం దాటిన తరువాత స్కూటర్ అదుపు తప్పి రోడ్డు పై పడిపోయారు. ఈ సంఘటనలో అతనిబలమైన గాయాలు కావడంతో అదే మార్గంలో వస్తున్న కావలి రెడ్ క్రాస్ కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, రెడ్ క్రాస్ జీవిత సభ్యులు సురే మదన్ మోహన్ రెడ్డి, బొట్లగుంట హరిబాబు, ఆశా రామమోహన్ రావు గమనించి, కావలి రెడ్ క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ కు సమాచారమిచ్చి, అతనిని సకాలంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి చేయడం జరిగింది. రవిప్రకాష్, ఇతర రెడ్ క్రాస్ వాలంటీర్లు ఏరియా ఆసుపత్రి కి చేరుకుని అత్యవసర విభాగం సిబ్బందిని అప్రమత్తం చేశారు. శ్రీనివాసులుకు కుడి పాదం వద్ద రెండు ఎముకలు విరగడంతో పాటు, తలకు బలమైన గాయాలు అవడంతో, అత్యవసర విభాగంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సద్దాం ప్రాధమిక చికిత్స చేసి బాధితునికి యం ఆర్ ఐ స్కాన్ చేయవలసి ఉందని, నెల్లూరు ప్రభుత్వ లేదా నారాయణ హాస్పిటల్ కు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం రెడ్ క్రాస్ సభ్యులను బాధితుని సకాలంలో ఆసుపత్రికి తీసుకు వచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగినపుడు సకాలంలో ( గోల్డెన్ అవర్ ) లో ఆసుపత్రికి చేర్చాలని, అలా తీసుకువచ్చిన వారికి గుడ్ సమరిటన్ అవార్డు వస్తుందని తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితునికి ఒక లక్ష యాభై వేల రూపాయల ఉచిత వైద్యం అందిస్తుందని పేర్కొన్నారు. అక్కడికి చేరుకున్న బాధితుని కుటుంబసభ్యులు రెడ్ క్రాస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు ధాన్యంపై గిట్టుబాటు ధర కల్పించాలి : రైతు దాసర శివప్రసాద్



**ముత్తుకూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** అహర్నిశల కష్టపడి పండించిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలంటూ బ్రహ్మదేవం పంచాయతీకి చెందిన రైతు దాసర శివప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని బ్రహ్మదేవి పంచాయతీలోని కోమటిగుంట వద్ద రైతులు ధాన్యం పోసిన రాశుల వద్ద విలేకరులతో మాట్లాడుతూ సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో రెండో నీళ్లు అందించారని అన్నారు. అయితే ఈ సారి రైతులకు పంట రాబడి ఎక్కువగా వచ్చిందని గిట్టుబాటు ధర కల్పించకపోవడం వల్ల రైతుల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. మిల్లర్లు దళారులతో కుమ్మక్కవడం వల్ల రైతులకు ఈ దుస్థితి వచ్చిందని తెలిపారు. శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. జిల్లా కలెక్టర్ చరవ చూపి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## నా భూమిక హద్దులు చూపండి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలువాయి మండలం గోపారం సచివాలయ పరిధిలోని చింతల్ ఆత్మకూరు గ్రామ రెవెన్యూ గల సర్వే నెంబర్ 32 సి1లో గల నాలుగు ఎకరాల ఆరు సెంట్లు భూమిలో నాకు సంక్రమించిన 39 సెంట్లు భూమికి హద్దులు చూపించాలని ఆ గ్రామానికి చెందిన ఎస్ నిరంజన్ సోమవారం ప్రజా విజ్ఞప్తిల దినంలో కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా గ్రామానికి చెందిన పి. శివశంకర్ భార్య వైదేహి ఈ భూమిని ఆక్రమించుకొని నాపై దౌర్జన్యం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ పొలంలో పైలు సాగు చేసుకునేందుకు వెళితే ఆటంక పరుస్తున్నారన్నారు. పొలం దగ్గరికి వెళితే చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించగా తాసిల్దార్ స్పందించి ఈ భూమికి రాళ్లు వేసి ఇచ్చాడన్నారు. వేసిన రాళ్ళను సదరు వైదేహి ఆమె అనుచరులు ఈ రాళ్ళను పీకి వేసి నారన్నారు. స్థానిక ఎస్పైకు ఫిర్యాదు చేయగా అతని పట్టించుకోలేదన్నారు. చింతలాత్మకూరు సర్వేనెంబర్ 32 సి1 భూమిని సర్వే చేయించి నా 39 సెంట్లు భూమి నాకు ఇప్పించి న్యాయం చేయాలని ఆయన కలెక్టర్ కోరారు.

## ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** జిల్లాలో వరి కోతల సమయం వచ్చిందని కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినము లో కలెక్టర్ ఆనంద్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంగపట్నం రమణయ్య వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో షాన్వాజ్, సిరాజ్, తదితర రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మా ఎకరా భూమి మాకు అప్పగించండి కలెక్టర్ సార్

– ప్రింటింగ్ క్లస్టర్ మెంబర్స్ కలెక్టర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** ప్రింటింగ్ క్లస్టర్ పరిశ్రమ కొరకు పరిశ్రమల శాఖ వారు ఆమంచర్లలో ఒక ఎకరా కేటాయించారని దానికి ప్రభుత్వ ధర కూడా ప్రింటింగ్ క్లస్టర్ వారు చెల్లించడం జరిగిందని, క్లస్టర్ మెంబర్స్ ప్రతాప్ రెడ్డి, మల్లికార్జున, భవాని సీను, హరనాథ్ సోమవారం కలెక్టరేట్లో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఓ ఆనంద్ కలిసి తమ సమస్యపై చర్చించారు. ఈ సమస్యపై కలెక్టర్ వెంటనే జెసి కార్తీక్‌తో చర్చించగా నెల్లూరు ఆర్డీవోకి చెప్పు ఉన్నామని, సమస్య వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా జెసి కలెక్టర్‌కు తెలిపారు. ఆ స్థలం ఫారెస్ట్ వారితో కొన్ని ఇబ్బందులు వున్న కారణంగా ఆలస్యమవుతున్నదని దానిని వారంలోపు పరిష్కరించే దిశగా చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ మెంబర్స్ ప్రతాప్ రెడ్డి, మల్లికార్జున, భవాని సీను, హరనాథ్ పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు తీవ్రమైన నష్టం జరుగుతుంది

– వైసార్సీపీ నగర అధ్యక్షులు సుభాన్ భాష కలెక్టర్‌కు వినతి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** సోమవారం కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నెల్లూరు జిల్లా వై ఎస్ ఆర్‌సీపీ దివ్యాంగుల విభాగం నగర అధ్యక్షులు సుభాన్ భాష ఆధ్వర్యంలో దివ్యాంగుల సదరం సర్టిఫికెట్ల విషయంలో వైకల్య శాతం తగ్గించడం వలన అర్హులైన దివ్యాంగులకు తీవ్రమైన నష్టం జరిగిందని దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను త్వరతగ తిన నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేయాలని, కోరారు. దివ్యాంగుల విభాగం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరో దివ్యాంగుల ఉద్యమానికి శ్రీకారం చుట్టవలసి వస్తుందని హెచ్చరిస్తు. ఈ కార్యక్రమంలో షాహుల్ హమీద్, రమీజా భీ, శివ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జి ని తక్షణమే పూర్తి చేయాలి



**కావలి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** దాదాపు పుష్కర కాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లై ఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తి చేయాలని ఆర్.అండ్. బి ఈ.ఈ కార్యాలయ సూపర్డెంట్‌కు ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు మాట్లాడారు 100 గ్రామాల ప్రజలకు కావలి పట్టణంలోని వైకుంఠపురం జనతా పేట తదితర ప్రాంతాల ప్రజలకు అవసరమైన ఫ్లైఓవర్ బ్రిడ్జి అసంపూర్తిగా ఉండటం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు పట్టణం పెరుగుతున్నది గ్రామాల నుండి వలసలు పెరిగిపోయి పట్టణము మరింత ఇరుకుగా తయారవుతున్నది. మరోవైపు అందుకు తగినట్లుగా ప్రజల రాకపోకలకు ప్రయాణాలకు తగినంత రహదారులు బ్రిడ్జిలు లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అంతేకాక ట్రాఫిక్ సమస్యలతో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు .పట్టణంలో ఉన్న ఉదయగిరి బ్రిడ్జి నిత్యం రిపేర్లకు గురవడం ఫలితంగా ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగడం ఒకవైపు చూస్తూనే ఉన్నామని ఇటువంటి తరుణంలో పట్టణానికి మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అవసరమని అన్నారు. కనుక పుష్కరకాలంగా అసంపూర్తిగా ఉన్న పెద్దపవని ఫ్లైఓవర్ బ్రిడ్జిని తక్షణమే పూర్తిచేయాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు డిమాండ్ చేశారు.ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్ సిపిఐ రాష్ట్ర నాయకులు దామ అంకయ్య సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మి రెడ్డి సిఐటియు నాయకులు కృష్ణ మోహన్ లు ఉన్నారు.

## కావలిలో రేషన్ డీలర్ పై చర్యలు



**కావలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** కావలి పట్టణంలో రేషన్ బియ్యం పై జరుగుతున్న అక్రమాలపై సివిల్ సప్లై డిటి విజయమ్మ సో మవారం పట్టణ ంలోని పలురేషన్ దుకాణా లలో తనిఖీలు నిర్వహించడం జరిగింది ఇం దులో భాగంగా కావలి ,కలుగో ళమ్మపేటలోని షాప్ నంబర్ 15 లో తనిఖీలు నిర్వహించగా లెక్కల ప్రకారం ఉండవలసిన బియ్యం కంటే 545 కిలోల బియ్యం తప్పుగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది దీంతో సంబంధిత డీలర్ పై 6(ఏ) క్రింద కేసు నమోదు చేయడంతో పాటు అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు

## శ్రీగోపాలక కృష్ణయ్య స్కూల్‌లో సైన్స్ ప్రయోగాలు




**బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో సోమవారం గుంటూరుకి చెందిన డాక్టర్ చివుకుల సాంబశివరావు చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో సైన్స్ ప్రయోగాలు విద్యార్థులతో చేయించారు.ప్రయోగం చేసిన తరువాత విద్యార్థులకే ఆ ప్రయోగంను ఇచ్చివేశారు. విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతు ఈ ప్రయోగాలు 2 వందల పాఠశాలలో లక్షా పది వేలమంది చే ప్రయోగాలు చేయించడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ ఆనను ప్రత్యేకంగా అభినందించారు. టస్టు సిఇఒ డాక్టర్ సాంబశివరావు, విద్యార్థుల చే ప్రయోగాలు చేయించారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, మాల పాటి వెంకటరత్నం,విద్యార్థి అకాడమి పౌండర్అండ్ చైర్మన్ నెల్లూరు వారు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ ప్రొసీడింగ్ అందజేసిన తహసీల్దార్



కలిగిరి,**సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** ఆధార్ కార్డులేని గిరిజనులకు కలిగిరి మండల ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ గిరీష్ కుమార్ గిరిజనులకు ఆధార్ కార్డు ప్రొసీడింగ్ పత్రాలను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా గిరీష్ కుమార్ మాటాడుతూ ఇప్పటికీ చాలామంది సంచార జాతులు వారికీ, ఒకచోట నుండి మరియొక చోటికి సంచరిస్తున్న అనేక గిరిజన కుటుంబాలకు ఆధాం కార్డులు లేవన్నారు. దీనితో వారికి ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు వారి దరికి చేరడంలేదన్నారు. ఇది ఆలోచించిన ప్రభుత్వం వారికి కూడా మంచి చేయాలనే సదుద్దేశ్యంతో ఆధార్ అందజేసే కార్యక్రమం చేపట్టిందన్నారు. ఆధార్ వల్ల సంచార జాతుల కుటుంబాలకు ఎంతో మేలు జరుగనున్నదన్నారు. వారి పిల్లల చదువులు, వారికి ప్రభుత్వం అందజేసే ప్రభుత్వ పథకాలు నేరుగా వారు ఎక్కడున్నా పొంద వచ్చన్నారు. దీనికోసం ప్రభుత్వ నిబంధనల్లో వీరికి కొంత సడలిపు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గ దర్శకాలను పాటిస్తూ వారికి ఆధార్ కార్డు లకోసం ప్రొసింగ్ అందజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా తమకు ఎలాంటి ఇబ్బందిలేకుండా ఆధార్ ప్రొసీడింగ్ అందజేసిన మండల తహసీల్దార్‌కు యానిది సంఘా లతరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఫతేల్ నగర్ యానాది మహానాడు సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోట్లూరి ఆలీషా,రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు చౌటూరిమహేశ్వరి,నెల్లూరు జిల్లా అధ్యక్షులు చౌటూరి మురళీ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.డి.ఓ ను మర్యాద పూర్వకంగా కలిసినా ఆర్.టి.ఓ




**కావలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** కావలి ప్రాంతీయ రవాణా అధికారిగా పి మురళీధర్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సన్నీ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేయడం జరిగింది.అనంతరం పలు విషయాలను చర్చించుకోవడం జరిగింది.కలిసిన వారిలో కావలి వాహన తనిఖీ అధికారి పి.సుందర రావు,సహాయ వాహన తనిఖీ అధికారి కరుణాకర్‌లు ఉన్నారు

## పూర్వ విద్యార్థి నారాయణరెడ్డి విశ్వోదయ పాఠశాలకు భారీ విరాళం



**కావలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** కావలి విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో 50 సంవత్సరాల క్రితం విద్యనభ్యసించి పాత జ్ఞాపకాలను కొత్త కళ్ళతో చూసుకోవాలని చదువుతోపాటు క్రమశిక్షణ నైతిక విలువలు నేర్పిన గురువులను స్మరించుకోవాలని 1975-76 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ పాఠశాలలో ఎనిమిదవ తరగతిలో ప్రవేశం తీసుకొని చదువులో పాఠశాల టాపర్‌గా నిలిచి జీవితంలో స్థిరపడిన ఏలూరు నారాయణరెడ్డి విశ్వదయ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సౌకర్యాల దృష్ట్యా లక్ష రూపాయల విరాళం ప్రకటించడం జరిగింది ఈ సమ్మేళనానికి అధ్యక్షత వహించిన సిహెచ్ అజయ్‌కుమార్,పూర్వ విద్యార్థులు నారాయణరెడ్డిని దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది ఏలూరు నారాయణరెడ్డి ముసునూరులో ఏలూరు రామిరెడ్డి,బుజ్జక్క దంపతులకు 1961లో జన్మించడం జరిగింది పదవ తరగతిలో ఎస్.పి.ఎల్‌గా ఎన్నికై స్కూల్ ఫస్ట్ సాధించడం జరిగింది. ఇంటర్ జవహర్ భారతి కళాశాలలో ఇంజనీరింగ్ ఆర్.ఇ.సి వరంగల్ లో పూర్తి చేయడం జరిగింది .ఆర్.ఇ.సి వరంగల్‌లో ఎంటెక్ పూర్తి చేసి ప్రథముడిగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు ప్రస్తుతం అమెరికాలో స్థిరపడ్డారు చిన్నతనం నుంచి కష్టపడే మనస్తత్వం ఉన్న నారాయణరెడ్డి ప్రతిరోజు ము సునూరు నుండి పాఠశాలకు కావలికి నడిచి వచ్చేవారు తనను ఉన్నత స్థితికి తెచ్చిన విశ్వదయ అభివృద్ధికి విద్యార్థులకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణరెడ్డిని పూర్తిగా తీసుకొని పలువురు పూర్వ విద్యార్థులు మదన్ మోహన్, జనార్దన్ రెడ్డి, ప్రసాద్, ఎస్ జి కె రెడ్డి లు పాఠశాలకు ఆర్థిక సహాయం చేయడం జరిగింది

## సొసైటీ సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** పడుగుపాడు సహకార పరపతి సంఘం సేవలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పడుగుపాడు సహకార సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్ సుందర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న సొసైటీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సొసైటీ పాలకవర్గం ప్రత్యేక సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సొసైటీలో పనిచేసే ఉద్యోగులంతా బాధ్యతగా ఎంరికి కేటాయించిన విధులు వారు సక్రమంగా నిర్వహించాలన్నారు. 29వ తేదిన సొసైటీకి సంబంధించి మహాసభ నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే రోజు బ్లడ్ క్యాంప్ నిర్వమించడమే కాకుండా సేంద్రియ ఎరువులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ ఆధ్వర్యంలో రైస్ కూడా అమ్మకాలు చేపట్టేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సొసైటీ పరిధిలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నాలుగు గోఆములు చెర్లోపాలెం, వేగూరు, పోతిరెడ్డిపాలెం, పాటూరు గ్రామాల్లో ఉన్నాయని, వీటిని ఆయా ప్రాంతాలకు సంబంధించిన రైతులు తమ అవసరాలకు విని యోగించుకునేలా సహకరించలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం సొసైటీ పరిధిలో ఉన్న లాకర్లు పూర్తి అయ్యా యని, మరో లాకర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు బంగారంపై రూ.14.30 కోట్ల మేర రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు ఎన్. జయప్రకాష్, ఎన్. శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## రైతుల పక్షాన ఎల్లవేళలా వైసీపీ



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9వ తేది చేపట్టనున్న అన్నదాతకు అండగా వైసీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా జిల్లాలోని వైసీపీ నాయకులు, రైతులు ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని జిల్లా వైసీపీ రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ నెల్లూరులోని అంబేద్కర్ విగ్రహం వద్దకు ఉదయం 9 గంటలకల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలు రైతులు చేరుకుని అక్కడి నుంచి ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతుకు గిట్టుబాటు ధర కల్పించే వరకు కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నిరసన కార్యక్రమానికి వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసీపీ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు రాపూరు డిపోకు ఆర్టీసి యండీ ద్వారకా తిరుమల రావు

**రాపూరు,సెప్టంబరు8ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి యండీ ద్వారకా తిరుమల రావు మంగళవారం రాపూరు ఆర్టీసీ డిపోకు రానున్నారు. రేణిగుంటకు విమానంలో వచ్చి అక్కడ నుండి మద్యాహ్నం 12.30 గంటలకు ఆయన రాపూరు ఆర్టీసి డిపోను సందర్శిస్తారు. ఈ సందర్భంగా ఆయన డిపోను తనిఖీ చేసి, సిబ్బందితో సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు.

## రజిత్‌కుమార్‌రెడ్డిని సత్కరించిన వైసీపీ నేతలు



**కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త :** వేస్సార్ కాంగ్రెస్ పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన తురకా భాస్కర్ కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిశాలువా,బొకేతో అభినందించారు.తనకు ఈపదవి ఇచ్చేందుకు కృషిచేసిన మాజీమంత్రి ప్రసన్నకుమార్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్ రెడ్డి, వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కె. ప్రసాద్, పుచ్చలపల్లి వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## వాహన మిత్ర 25 వేల రూపాయలు ఇవ్వాలి



**బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికులకు 25 వేలు రూపాయాలు వాహన మిత్ర పథకం ద్వారా 25 వేల రూపాయాలు ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి చల్లకోలుసు మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. సోమవారం తహసిల్దారు కార్యలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతు శ్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ప్రభుత్వం ఉచితంగా ఆర్టీసి బస్సు కల్పించిందని ఈ పథకానికి తాము వ్యతిరేఖం కాదని తెలిపారు. అదే క్రమంలో ఈ పథకంతో నష్టపోతున్న ఆటో కార్మికులకు ప్రభుత్వ సహకారం అందించాలని వాహన మిత్ర పథకం కింద 25 వేల రూపాయాలు ఇచ్చి ఆటో కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. గత ప్రభుత్వ వాహనాల ఎస్‌సి ప్రక్రియను ప్రవేటు వారికి అప్ప గించిందని,అప్పుడు సిఐటియు ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆప్రక్రియ ప్రవేటుకు ఇవ్వడం ఆపుదల చేశారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఎఫ్‌సి చేసి ప్రక్రియను మరలా ప్రవేటు వారికి అప్ప గించింది. ఈ ఎఫ్‌సి టెస్టింగ్ సెంటర్‌ను ముత్తుకూరు మండల కప్పల దొరువు వద్ద ఏర్పాటు చేశారు. వారి నిబంధనలో చాలా కఠినంగా ఉన్నాయి. ఏరోజు చలానా రోజు మాత్రం పనిచేస్తుంది. సమయానికి వాహన దారుడు రాలేకపోతే మరలా బుక్ చేసుకోవాలని దీని వలన వాహనాలను నష్టపోతారని తెలిపారు.స్లాట్ బుక్ చేసుకున్న సమయానికి వాహనదారుడు టెస్టింగ్ సెంటర్‌కి వెళ్ళలేకపోతే అది రద్దు అవుతుంది. మరలా స్లాబ్ బుక్ చేసుకోని ఎఫ్‌సి కోసం వాహనాలు సుదూర ప్రాంతం రావల్సి ఉంటుంది. సీతారాంపురం మండలం, కందుకూరు నియోజకవర్గం, రాపూరు, దూర ప్రాంతాల నుండి రావడం ప్రయాణ భారం అవుతుందని తెలిపారు. వాహన నిబంధనలు కఠినంగా ఉన్నందున వెంటనే పాత పద్దతి ప్రకారం వాహ నాలు ఎఫ్‌సిలను ఆర్టీవో కార్యాలయం వద్ద నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు మండల అద్యక్షులు రాదయ్య, ఆటో కార్మిక సంఘం నాయకులు మాల్యాద్రి సునీల్,రాహుల్, నాగరాజు, శ్రీనాద్, మాదవ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లేశామన్నా.. మా సమస్యను పరిష్కరించు



**వింజమూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త** మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఏకిస్తీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెం గ్రామంలోని బీసీ కాలనీ వాసులు తెలుగుదేశం పార్టీపై అభిమానంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సేవాకార్యక్రమాలకు ప్రభావితమై కాలనీ వాసులందరిని తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశా మని తెలిపారు. మా గ్రామ సమస్యలు మీరైనా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలంటూ చింతలపాలెం గ్రామస్తుల సోమవారం మండల దేశం పార్టీ కన్వీనర్ గూడ నర్సా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొద్ది నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యను వివరించారు. అలాగే గ్రామంలో కనీస సౌకర్యాలై రహదారులు లేవని తెలిపారు. తమ గ్రామం కనీస సౌకర్యాలు లేకుండా జీవించాల్సి వస్తుందని తెలిపారు. కాలనీలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని ప్రతి కుటుంబానికి జీవాలు పశువులు పోషణతో కుటుంబాలను పోషిస్తున్నామని తెలిపారు. తాగునీరు లేక పశువులు, జీవాలు మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. తాగునీటి కోసం ఎక్కడెక్కడో తిరుగుతూ ఒకటి రెండు బిందెలతో కాలం గడుపుతున్నామని తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన తప్పనిసరిగా నేనే మీ గ్రామానికి వచ్చి పరిశీలించి మీ సమస్యలన్నీ ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## మాదిగలను భయబ్రాంతుకు గురిచేసిన రాపూరు ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి



**నెల్లూరు,సెప్టంబరు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీ పరిధిలోని నవాబుపేట గ్రామానికి చెందిన మాదిగలను భయబ్రాంతులకు గురిచేసిన రాపూరు ఎస్ఐ యం.వెంకట రాజేష్‌పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పిఎస్ జిల్లా ఆధ్యక్షుడు సూరిపాక ఉదయ కృష్ణ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఆధ్యక్షుడు పందిటి అంబేద్కర మాదిగలు డిమాండ్ చేశారు. సోమవారం వారు నవాబుపేటలోని అరుంధతీయవాడలో మాదిగలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 30వ తేది వినాయక చవితి ఉత్సవాలలో బాగంగా విగ్రహ నిమజ్జనం ముగించుకొని తిరిగి గ్రామానికి చెరుకుంటున్న ఉత్సవ కమిటీ సభ్యులపై ఎస్ఐ వెంకట రాజేష్ వ్యవహరించిన తీరును ఖండిస్తూ విలేఖరుల సమావేశం నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో సభ్యులలో ఒకరైన నాగార్జున అనే వ్యక్తిని ఆసభ్య పదజాలంతో దుర్భాషలాడుతూ పిలిపించి లాఠీ జులిపించగా అది చూసిన వెంకయ్య అనే వ్యక్తి రాజేష్ సార్ ఆగండి ఎందుకు కొడుతున్నారు అని అడుగగా అనుమతులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించి డిజే పాటలు పెట్టారని సమాచారం మాకు వుందని ఎస్సై చెప్పగా, అలా ఎమి జరుగలేదు సార్ అలా జరిగివుంటే మీరు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలా కాకుండా ఎందుకు కొడతారు అని ప్రశ్నించినందుకు, నన్ను పేరు పెట్టి పిలవడమే కాకుండా నాకే ఎదురు సమాదనం చెపుతావురా అంటూ అతని చెంపపై కొట్టడమే కాకుండా నువ్వు లాయర్ అయితే నాకేంటి, నిపై కూడా కేసు పెడతా, నా కోడక్కల్లారా స్టేషన్లో చంపి పాతేస్తా మీ అందరిని అంటూ గ్రామంలో మహిళలను, మాదిగ పెద్దలను భయ బ్రాంతులకు గురిచేయడం చాలా దారుణమైన చర్య అన్నారు. మండలంలో ఎన్నో వినాయక ఉత్సవాలు జరిగాయాని, ఎక్కడా చర్యలు లేవని, కేవలం మాదిగలు అన్న చిన్న చూపుతోనే ఇలాంటి చర్యలకు ఎస్సై పాల్పడ్డారని, ఎస్సై వెంకట రాజేష్ వ్యవహరించిన తీరు హేయమైన చర్యగా భావిస్తున్నామని, వెంటనే ఎస్సై వెంకట రాజేష్‌ను సస్పెండ్ చేయాలని, లేదంటే ఛలో రాపూరు పిలుపుకి వెనుకాడబోమని, ఈ విషయంపై ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకోని వెళ్లి జిల్లా వ్యాప్తంగా బలమైన పోరాటం చేస్తామన్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి ఎస్సై వెంకట రాజేష్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో న్యాయవాది కుమ్మరగుంట నాగరాజు, ఎంఎస్పీ మూడు మండలాల ఇన్‌చార్జ్ చింతకుంట అంకయ్య మాదిగ, ఎమ్మార్పిఎస్ మండల ఆధ్యక్షుడు పచ్చిగళ్ళ ప్రేమ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పిఎస్ టౌన్ ఆధ్యక్షుడు మంగళపురి వెంకటేష్ మాదిగ, న్యాయవాది నాగసాల వెంకయ్య, ఎమ్మార్పిఎస్,ఎంఎస్పీ నాయకులు తాడి రాజా మాదిగ, అడసనపల్లి వేమయ్య మాదిగ, ఏసుపోగు పెంచలయ్య మాదిగ, పచ్చిగళ్ళ వెంకటరమణ మాదిగ, పచ్చిగళ్ళ విజయ మాదిగ, చింతకుంట శ్రీనివాసులు మాదిగ, నిప్పట్ల నాగరాజు మాదిగ, అడసనపల్లి పెంచలయ్య మాదిగ, నిప్పట్ల రవి మాదిగ, గ్రామంలోని మాదిగ పెద్దలు, యువకులు తదితరులున్నారు.

## గ్రీవెన్స్‌కు డుమ్మా కొడుతున్న అధికారులు



**చేజర్ల సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడుతున్నారు. పోకపోతే ఏమవుతుందిలే ఎవరు ఏం చేస్తారు లే అనుకుంటు ఎగ్గొట్టడం పరిపాటిగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో లబ్దిదారులు సమస్యల పరిష్కార నిమిత్తం ఈ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. అధికారులు అర్జీలు స్వీకరించి సమస్యలను పరిష్కరించాలి. ఇందులో భాగంగా చేజర్ల తహసిల్దారు కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి కొందరు అధికారులు సోమవారం గైరు హాజరయ్యారు. విద్యుత్ శాఖ ఏఈ,ఆర్‌డబ్ల్యూస్ ఏఇ,సోమశిల ప్రాజక్టు ఏఇలు, గ్రీవెన్స్ సెల్‌కు హాజరు కాకపోవడం విశేషం. దీంతో అర్జీలతో ఈ గ్రీవెన్స్ సెల్‌కు హాజరైన ప్రజలు నిరుత్సాహంతో వెనుదిరిగారు. జిల్లా ఉన్నత అధికారులు ఈ గైరు హాజరైన అధికారులు పనితీరును మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఈవిషయంపై తహసిల్దారు కార్యాయలంలో సీనియర్ అసిస్టెంట్ హరిబాబును వివరణ కోరగా మూడు శాఖల అధికారులు హాజరు కాకపోవడం వాస్తవమేనని తెలిపారు.

## నూతన పనులను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్ ,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ములుమూడి బస్టాండ్ కూడలి ఆజాద్ సెంటర్ సమీపంలో నూతనంగా జరిగిన రోడ్డు నిర్మాణ పనులను సోమవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు సుబ్బారావు, ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు తొలగింపు



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఇండియ న్ రెడ్ క్రాస్ సొసైటీ రోడ్డు, స బ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీ పంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసి ఉన్న షాపులను సోమవారం పరిశీలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వెంబడి షాపులను ఏర్పాటు చేయకూడదని, వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భాను శ్రీ నగరపాలక సంస్థ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మీ ఆలయంలో పసుపు దంచు కార్యక్రమానికి శ్రీకారం



**ఉదయగిరి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బీసీ కాలనీ సమీపంలోని సంతాన లక్ష్మీ ఆలయంలో 22నుంచి జరుగనున్న దసరా మహోత్సవాలను పురస్కరించుకుని సోమవారం మహిళా భక్తులు ఆలయ ప్రాంగణంలో పసుపు దంచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా మహోత్సవాలు ఈనెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతాయన్నారు.ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని ప్రతి రోజు ప్రత్యేక అలంకరణలో దర్శనం ఇస్తామన్నారు. మహిళ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పసుపు దంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## కండలేరులో 42.050 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),సెప్టంబరు 8 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో సోమవారం ఉదయం నాటికి జలాశయంలో 40 టీయంసీల నిటీ నిల్వ దాటి ప్రస్తుతం జలాశయంలో 42.050 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 6000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 985 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1125 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినరాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి



**నెల్లూరు,సెప్టంబరు 8 ప్రభాతవార్త :** నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకునిగా నియమితులు కావడంతో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినరాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో ..వైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకునిగా నియమితులైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మర్యాద పూ ర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలు సుధీర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకునిగా నన్ను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని సుధీర్ రెడ్డి తెలి పారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి అదేశానుసారం పని చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని.. నెల్లూరు సిటీ, రూరల్ నియోజకవర్గాలలో మరింత బలోపేతం చేస్తా మని తెలిపారు.



## రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటిని ఘనంగా సన్మానించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్,సెప్టెంబర్ 8,ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రధాన ఉద్యోగ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్‌కి అల్లంపాటి పెంచలరెడ్డి (సెక్రటరీ, నుడా) జిల్లా అధ్యక్షులుగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈక్రమంలో ఆయన్ని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. రెవెన్యూ ఉద్యోగులు ఉం చిన నమ్మకాన్ని నిలబెట్టుకొని.ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కోటంరెడ్డి అన్నారు. జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో పెంచలరెడ్డి విశేష కృషి చేశారని ఆయన అన్నారు. రెవెన్యూ శాఖ ప్రభుత్వంలో అత్యంత కీలకమని. మెజార్టీ ఉద్యోగులు ఉన్న రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్య క్షులుగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గొప్ప విశేషం అని అన్నారు. ప్రస్తుతం నుడా సెక్రటరీగా ఉన్న పెంచలరెడ్డికి నుడా అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. పెంచలరెడ్డి మాట్లాడుతూ సన్మానించిన నుడా చైర్మన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరచారు.